పలు రైళ్ల దారి మళ్లింపు

కాజీపేట, జూలై 1 : కాజీపేట– బల్లార్షా సెక్షన్‌లో జరుగుతున్న మూడో లైన్ ఇంటర్ లాకింగ్, నాక్ ఇంటర్ లాంకింగ్ పనుల కారణంగా పలు ప్రయాణికుల రైళ్లను అధికారులు దారి మళ్లించారు. సికింద్రాబాద్– న్యూఢిల్లీ మధ్య రోజూ నడిచే తెలంగాణ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను 4, 5, 6 తేదీల్లో, న్యూఢిల్లీ – హైదరాబాద్ రూట్‌లో 3, 4, 5 తేదీల్లో కాజీపేట, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్ల మీదుగా కాకుండా నిజామాబాద్, బల్లార్షాల మీదుగా నడిపిస్తున్నారు. అలాగే, గోరఖ్‌పూర్– యశ్వంతపూర్ మధ్య నడిచే వారాంతపు రైలును ఈ నెల 6న ముక్తేడ్, నిజామాబాద్, సికింద్రాబాద్ మీదుగా, గోరఖ్‌పూర్– సికింద్రాబాద్‌ల మధ్య ప్రతి బుధ వారం నడిచే గోరఖ్‌పూర్ రైలును ఈ నెల 3న, సికింద్రాబాద్– గోరఖ్‌పూర్‌ల మధ్య ప్రతి గురువారం నడిచే రైలును ఈ నెల 4న ముక్తేడ్, నిజామాబాద్ మీదుగా దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు గమనించాలని కోరారు.

6 నుంచి ఎంసీఏ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : కాకతీయ యూనివర్సిటీ ఎంసీఏ సెకండియర్ రెండో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6 నుంచి జరుగుతాయని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. 6న మొదటి పేపర్, 9న రెండో పేపర్, 11న మూడో పేపర్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతాయన్నారు.

దూరవిద్య డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : కేయూ దూరవిద్య కేంద్రం డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షల్లో నలుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఓయూ పీజీ కాలేజీలో ఇద్దరు, సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో ఇద్దరిని డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : కేయూ పరిధిలో సోమవారం నుంచి జరిగే ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు. ఈ నెల 20న మొదటి పేపర్, 22న రెండో పేపర్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు గమనించాలని సూచించారు.

బహిరంగ హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్రయింటు అయిన శ్రీ గొరె బాబు , తండ్రి : పోచయ్య, వయస్సు 58 సం.. లు , వృత్తి: వ్యవసాయం , నివాసం: ఇంటి నెంబర్ 9-68, గ్రా: ముస్తఫాపూర్, మం: భీమదేవరపల్లి, జిల్లా: హన్మకొండ , గారలు స్థానిక ముస్తఫాపూర్ గ్రామము లోని సర్వే నెంబర్ 175/F, విస్తీర్ణం ఎ.2.21 గుం., సర్వే నెంబర్ 175/F/2 విస్తీర్ణం ఎ. 1:11 గుం., మరియు సర్వే నెంబర్ 174/B విస్తీర్ణం ఎ. 0- 27 గుం., మొత్తం ఎ. 4-19 గుం.ల వ్యవసాయ భూమికి హక్కు దుయిమని అయియున్నాడు. కాగా, నా క్రయింటు కలిగివున్న పై తెలిపిన వ్యవసాయభూమిపై కొందరు అక్రమార్కులు అనగా రాచకొండ రాజు, తండ్రి : సత్తయ్య, నివాసము : కొత్తకొండ గ్రామము మరియు అతని భార్య శ్రీమతి రాచకొండ సబిత, భర్త : రాజు , కొత్తకొండ గ్రామము, మరియు శ్రీమతి అనంతుల అంజలి, భర్త : సత్యనారాయణ, నివాసము గ్రా: కొత్తకొండ, మం: భీమదేవరపల్లి, హన్మకొండ జిల్లా గారలు అక్రమముగా తప్పుడు సివిల్ కేసులు నా క్రయింటు పై, అతని వ్యవసాయ భూములపై(1) O.S. నం 4898/2022 , (జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, హన్మకొండగారి కోర్టులో పెండింగ్ లో ఉన్నది). మరియు (2) O.S. నం 2/2024, మరియు (3) O.S. నం 29/2024 (రెండు కేసులు మొదటి అదనపు సీనియర్ సివిల్ కోర్టు, హన్మకొండ గారి కోర్టులో పెండింగ్ లో ఉన్నవి) వేసి ఉన్నారు. కాగా, అట్టి పై తెలిపిన మూడు సివిల్ కేసులలో పైవారికి వ్యతిరేకంగా నా క్రయింటు అయిన శ్రీ గొరె బాబు గారికి అనుకూలంగా తీర్పు వచ్చునని ముందుగానే గ్రహించి , అట్టిపై తెలిపిన అక్రమార్కులు అనగా శ్రీమతి రాచకొండ సబిత, భర్త: కే.శే. రాజు, మరియు శ్రీమతి అనంతుల అంజలి, భర్త: సత్యనారాయణ, గ్రా: కొత్తకొండ గారలు అన్యాయంగా అక్రమంగా నా క్రయింటుకు నష్టపరచవలెనన్న దుష్ట తలంపుతో పై ఇరువురు అట్టి పైన తెలిపిన నా క్రయింటుకు చెందిన వ్యవసాయ భూములను ఇతరులకు అక్రమంగా అమ్మ జూపుట నిమిత్తంగా నా క్రయింటు శ్రీ గొరె బాబు కు రూఢీగా తెలియ వచ్చినది.

కావున, నా క్రయింటు అగు గొరె బాబుకు చెందిన పై తెలిపిన వ్యవసాయ భూములను ఇతరులెవ్వరునూ కొనుగోలు చేయరాదని, మరియు అట్టి భూములపై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ ఎలాంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవని మరియు అట్టి అక్రమార్కులపై నా క్రయింటు తీసుకొనే సివిల్ మరియు క్రిమినల్ కేసుల చర్యలకు భాద్యులగుదురని ఇందు మూలంగా సమస్త జనులకు ఇట్టి బహిరంగ హెచ్చరిక ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

ఇట్లు: **జి. కిషోర్ కుమార్** అడ్వకేటు,
ఇంటి నెంబర్ 9-7-6, ఎల్లమ్మ బజార్,
వరంగల్ -506002, సెల్ - 9951838682.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- **వివిధ సమస్యలపై 165 దరఖాస్తులు**
- **కలెక్టర్ పీ ప్రావీణ్య.. బాధితుల నుంచి అర్జీల స్వీకరణ**

విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ, జూలై 1 : ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. బాధితులు చెప్పిన విషయాలను విన్న కలెక్టర్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అప్పగించారు. వివిధ సమస్యలపై మొత్తం 165 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించి 40, ఆర్‌డీవోలకు సంబంధించి 39, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లకు సంబంధించి 12, డీఆర్‌డీవోకు సంబంధించి 8, ఎంపీడీవోలు 5, డీఎంహెచ్‌వో 4, డబుల్ బెడ్‌రూం 4, డీపీవో, డీసీఎస్‌వో కార్యాలయానికి సంబంధించి మూడు చొప్పున రాగా మిగిలినవి ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన దరఖాస్తులు ఉన్నాయి. అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్‌డీవోలు నారాయణ, వెంకటేశ్ విజ్ఞప్తులు తీసుకున్నారు.

జిల్లా గణాంకదర్శిని ఆవిష్కరణ..

జిల్లా గణాంకదర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022–23) పుస్తకాన్ని కలెక్టర్ ప్రావీణ్య కలెక్టరేట్‌లో సోమవారం ఆవిష్కరించారు. గణాంకదర్శినిలో జిల్లా సమాచారంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం సేకరించి పొందుపర్చామన్నారు. ఇందులో 20 చాప్టర్లు, 187 టేబుల్స్ ఉంటాయన్నారు. ఈ పుస్తకంలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, బ్యాంకింగ్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు, ప్లానర్స్, రీసెర్చ్ స్కాలర్లు, పరిపాలనలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. దీన్ని రూపొందించేందుకు సహకరించిన జిల్లాఅధికారులు, సీపీవో సత్యనారాయణరెడ్డి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

మెరుగైన సేవలు అందిస్తేనే గుర్తింపు

విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించే అధికారులకు మంచి గుర్తింపు ఉంటుందని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హరి ప్రసాద్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రమేశ్ బాబు ఉద్యోగమిరమణ సందర్భంగా కలెక్టరేట్‌లో వారిని జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి, అంచలంచెలు ఎదిగిన అధికారులను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలోడీఆర్‌వో గణేశ్, ఆర్డీవో రాంరెడ్డి, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ఫలితాలను విడుదల చేస్తున్న కావాటి కరుణ

'పింగిళి' సెమిస్టర్ ఫలితాల విడుదల

నయీంనగర్, జూలై 1 : వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాల(అటానమస్)లో బీఏ, బీకాం, బీఎస్సీ, రెండో, నాలుగో, ఆరో సెమిస్టర్ ఫలితాలను కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీ వాకాటి కరుణ హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండటం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, రామకృష్ణారెడ్డి, రేణుక, శిరీష, సుహాసిని, పార్వతి, సురేశ్‌బాబు, తిరువెంగళాచారి పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న డిప్యూటీ ఆర్ఎం మాధవరావు

ఆర్టీసీ డీలక్స్ మహిళా ప్రయాణికులకు లక్కీడ్రా

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు బహుమతులను అందజేయడానికి సోమవారం హనుమకొండ బస్‌స్టేషన్‌లో డ్రా తీశారు. హనుమకొండ, ఉప్పల్, హైదరాబాద్ రూట్‌లో తిరిగే డీలక్స్ బస్సులకు సంబంధించిన ఈ లక్కీడ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ నిర్వహించారు. డిప్యూటీ ఆర్ఎం మాధవరావు పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు. బీ రాణి ప్రథమ, బీకేవీ నారాయణమ్మ ద్వితీయ, కే శ్వేత తృతీయ బహుమతి పొందారు. విజేతలకు హనుమకొండ డిపోలో సంప్రదించాలని, ప్రతి 15 రోజులకోసారి ఇలా డ్రా తీస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ నజియా సుల్తానా, మెకానిక్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కేఎస్ రావు, కాసం మల్లికార్జున్ పాల్గొన్నారు.

319 మంది ఉపాధ్యాయుల బదిలీలు

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్లు 319 మంది బదిలీ అయినట్లు డీఈవో అబ్దుల్ హై తెలిపారు. జిల్లాలో బదిలీ అయిన టీచర్లు ఎంఈవోల నుంచి బదిలీ ఉత్తర్వులు పొంది వెంటనే వారికి కేటాయించిన పాఠశాలల్లో రిపోర్టు చేయాలన్నారు. 33 మంది పీఈటీలు, లాంగ్వేజ్ పండిట్లకు ఉత్తర్వులు రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ నుంచి అర్ధరాత్రి వరకు ఉత్తర్వులు వస్తాయని తెలిపారు.

గ్రేటర్ గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

- **సమస్యలు పరిష్కారం కావడం లేదని బాధితుల ఆవేదన**
- **అర్జీలు స్వీకరించిన కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే**

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూలై 1 : బల్దియా గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువెత్తాయి. గ్రీవెన్స్‌లో పలుమార్లు అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాక పోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. 40వ డివిజన్ ట్టవారి గడ్డ ప్రాంతంలో స్మార్ట్‌రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేశారని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కంకర పోసి వదిలిపెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొద్ది రోజుల్లో బీరన్న బోనాల జాతర ఉందని, రోడ్డు గుంతల మయంగా మారడంతో బోనాలతో వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతారని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ సివిల్ కాంట్రాక్టర్లకు ప్రతి నెలా బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ గ్రేటర్ కాంట్రాక్టర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సీఎంఏ, పట్టణ ప్రగతి, సబ్ ప్లాన్ పనులకు సంబంధించిన బిల్లులను జనరల్ ఫండ్ నుంచి చెల్లించాలని కోరారు. 56వ డివిజన్ పరిమళ కాలనీలో రోడ్ నంబర్ 12ఎఫ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, 20 శాతం నిధులను తామే చెల్లిస్తామని, వెంటనే రోడ్డు మంజూరు చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసింది. 2వ డివిజన్ పరిధి చింతగట్టు భగత్‌సింగ్ నగర్‌లో పైపులైన్ లేకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పైపులైన్ మంజూరు చేయాలని కార్పొరేటర్ లావుడ్యా రవి కోరారు. వరంగల్ కొత్తవాడ శ్మశానవాటికలో విద్యుత్ దహన సంస్కారాలకు చర్యలు తీసుకోవాలని ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు కమిషనర్‌కు విన్నవించారు. గ్రీవెన్స్ అనంతరం అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. గ్రీవెన్స్‌లో 81 వినతులు రాగా, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 41, ఇంజినీరింగ్ విభాగం 25, ప్రజారోగ్య విభాగం 6, పన్నుల విభాగానికి 9 వినతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, టీపీఆర్వో కోలా రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

దామెర పోలీస్‌స్టేషన్ తనిఖీ

దామెర, జూలై 1 : నూతన చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ హెచ్చరించారు. సోమవారం దామెర పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. భారతీయ న్యాయసంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యం అధినియం(బీఎస్ఏ) వంటి నూతన చట్టాలపై కానిస్టేబుళ్లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఫిర్యాదులను నమోదు చేయాలని ఆదేశించారు. పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్, ఏఎస్సై రాజు పాల్గొన్నారు.

తల్వార్లు పట్టి ఇబ్బందులు కల్గించారు

హనుమకొండ సీఐ సతీశ్

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : హనుమకొండ చౌరస్తాలో రెండురోజుల క్రితం కొందరు యువకులు తల్వార్లు తిప్పి వాహనదారులకు ఇబ్బందులు కల్గించారని హనుమకొండ సీఐ వీ సతీశ్ తెలిపారు. వాహనదారులు 100కు కాల్ చేస్తే వెంటనే తాను, సిబ్బంది అక్కడికి వెళ్లి చెదరగొట్టామే తప్ప ఎవరిపై చేయి చేసుకోలేదని, కావాలని తాను దురుసుగా ప్రవర్తించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని, చట్టానికి లోబడి సంబురాలు చేసుకోవాలని సీఐ సతీష్ సూచించారు.

విద్యుదాఘాతంలో పాడి గేదె మృతి

ఎల్కతుర్తి, జూలై 1 : మండలంలోని వల్లాభూపూర్ గ్రామంలో ఎర్రబెల్లి రవీందర్‌రావుకు చెందిన పాడి గేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. పొలం వద్ద గేదె మేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటు చేసిన ఎర్త్ వైర్ ఫెయిల్ కావడంతో షాక్ తగిలి మృతి చెందింది. ఎర్త్ వైర్ ఫెయిల్ అయిందని ట్రాన్స్‌కో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతు తెలిపాడు.

బీమా చెక్కు పంపిణీ

ఎల్కతుర్తి, జూలై 1 : మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యుడు తడుగుల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా, యూత్ క్లబ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును అతడి కుటుంబసభ్యులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, బోయిసపల్లి దేవేందర్‌రావు, బాపురావు, రవీందర్‌రావు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

అనాథ విద్యార్థులకు సేవ చేయాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 1 : ప్రతి ఒక్కరూ అవసరార్థులు, అనాథ విద్యార్థులకు సేవ చేయాలని వ్యాపారవేత్త, సంజీవిని మెడికల్ స్టోర్స్ అధినేత రేణుకింది శ్రీనివాస్ అన్నారు. రికార్డ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ 10వ డివిజన్‌లోని వేడుకల మందిరంలో నిర్వహించిన నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, అధ్యక్షుడు కుసుమ సురేశ్, అయిత వేణుగోపాల్, కుసుమ రమేశ్, కుసుమ ప్రకాశ్, శ్రీనివాస్, పిచ్చిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

కొత్తకొండ హుండీ ఆదాయం రూ. 5.38లక్షలు

భీమదేవరపల్లి, జూలై 1 : కొత్తకొండ వీరభద్రస్వామి హుండీ ఆదాయం రూ. 5లక్షల38వేలు వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. సోమవారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. హుండీ లెక్కింపులో రూ.5,08,445 విలువైన నోట్లు, రూ.29,789 నాణేలు కలిపి మొత్తం రూ. 5,38,234 వచ్చినట్లు తెలిపారు. వీటితో పాటు ఏడు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ యాటపోలు రాజమణి, పూదరి రవీందర్, పిడిశెట్టి కనుకయ్య, కొంగొండ సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, సరస్వతీ సేవా సమితి హుస్నాబాద్, వేంకటేశ్వర సేవా సమితి హనుమకొండ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలతో సత్వర న్యాయం

పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, జూలై 1 : నూతన చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యం అధినియం(బీఎస్ఏ) అమలవుతున్న సందర్భంగా హనుమకొండలోని కమిషనరేట్‌లో సోమవారం మీడియా ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించారు. కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. ఇకపై మహిళలు, మైనర్లపై దాడులు చేసే వారికి కఠిన శిక్షలు పడుతాయన్నారు. బాధితులు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, వీరికి రక్షణ కల్పించడానికి, దర్యాప్తులో పారదర్శకత కోసం పోలీసులు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తారని తెలిపారు. ఈ మూడు చట్టాలతో నేరం చేసిన నిందితులకు కోర్టు ద్వారా త్వరతగతిన శిక్షలు పడుతాయని చెప్పారు. బాధితులు ఫిర్యాదులను 8712685070 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని తెలిపారు. సమావేశంలో ఎస్‌బీ ఏసీపీ జితేందర్‌రెడ్డి, సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐలు రాఘవేందర్, కిషన్ పాల్గొన్నారు. కాగా, హనుమకొండ పోలీసు స్టేషన్‌ను సీపీ అంబర్ కిశోర్‌ఝా సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

బాధితులకు భరోసా కల్పించాలి..

బాధితులకు తక్షణ న్యాయం చేయాలని భరోసా కేంద్రం అధికారులకు సీపీ సూచించారు. వరంగల్ రంగంపేటలోని భరోసా కేంద్రం నాలుగో వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. కేక్ కట్ చేసిన అనంతరం బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన నష్ట పరిహారం చెక్కులు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బాధితులకు భరోసా కేంద్రం ద్వారా సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది పరితీరును సీఐ అర్షం సువర్ణను అడిగి తెలుసుకున్నారు. షీటీం ఇన్‌స్పెక్టర్ సుజాత పాల్గొన్నారు.

రిటైర్డు పోలీసు అధికారులకు సన్మానం..

కమిషనరేట్ పరిధిలో పనిచేసి ఉద్యోగ మిరణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని హనుమకొండలోని కమిషనరేట్‌లో సీపీ అంబర్ కిశోర్‌ఝా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేశ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్యులు అంకితభావంతో పనిచేయాలి

డీఎంహెచ్‌వో సాంబశివరావు

వరంగల్ : వైద్యులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో

వరంగల్, జూలై 1 : డాక్టర్లు అంకిత భావంతో వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ, బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది డీఎంహెచ్‌వో కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. హనుమకొండ డీఎంహెచ్‌వో, వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో యాకూబ్ పాషాతో పాటు ఇతర డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా చేపట్టిన వివిధ పథకాల ద్వారా మాతృ, శిశు మరణాలు తగ్గాయన్నారు. డాక్టర్లు తమ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఉమాశ్రీ, ఇష్తాకర్ అహ్మద్, హిమబిందు, ప్రహసిత్, గోపాల్‌రావు, దుర్గాప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఎస్‌వో ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీలో..

హనుమకొండ : సుబేదారిలోని రెడ్‌క్రాస్ సొసైటీలో పాలక వర్గం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సభ్యులు 'డాక్టర్ బిధాన్ చంద్రరాయ్' చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, జిల్లా పాలక వర్గ సభ్యులు సుధాకర్‌రెడ్డి, శేషుమాదవ్, రెడ్ క్రాస్ వైద్యులు కిషన్‌రావు, మదన్ మోహన్ రావు, మహమ్మద్ తహర్ మసూద్‌ను సన్మానించారు. నాగపురి తన్మయి జన్మదినం సందర్భంగా తలసీమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాతలకు సర్టిఫికెట్